Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, ఆగస్టు 15, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఢిల్లీ ఎయిమ్స్‌లో భారీ అగ్ని ప్రమాదం..



న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎయిమ్స్ లోని మదర్ అండ్ చైల్డ్ బ్లాక్‌లో గురువారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన 10 ఫైరింజన్లతో సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోగులు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుంటంతో అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదం వల్ల కొన్ని విభాగాలకు నష్టం వాటిల్లిందని చెప్పారు.



## మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: మూసీ నదిపై వంతెనలు నిర్మించాలనే హైదరాబాద్ ప్రజల చిరకాల కోరిక కాంగ్రెస్ పాలనలో సాకారం కావట్లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న అలసత్వాన్ని గురువారం ఆయన ఒక ప్రకటనలో ఎండగట్టారు. 'మూసీ నదిపై రాకపోకలను సులభతరం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో రూ.545 కోట్లతో 15 వంతెనలు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటి నిర్మాణ పనులు

(మిగతా 2వ పేజీలో)

# కశ్మీర్‌లోని కిష్తవాడ్‌లో గంటపాటు క్లౌడ్‌బరస్ట్

### 46మంది మృతి.. 220 మంది గల్లంతు.. చోసితీ గ్రామాన్ని ముంచెత్తిన భారీ వరద

- విరిగిపడిన కొండచరియలు.. ధ్వంసమైన ఇళ్లు, దుకాణాలు.. బాధితుల్లో మచైల్ మాత భక్తులు, ప్రజలు
- 167 మందిని రక్షించిన సహాయక బృందాలు.. ఎటు చూసినా హృదయవిదారక దృశ్యాలు..
- బురద, రాళ్ల కింద ఛిద్రమైన స్థితిలో మృతదేహాలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు
- క్లౌడ్ బరస్ట్‌పై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి .. పునరావాస చర్యలు వేగవంతం చేయాలన్న మోదీ



జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా గురువారం చోసితీ గ్రామాన్ని భారీ వరద ముంచెత్తింది. ఈ ఘటనలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు సహా ఏకంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 220 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వారిలో 38 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు

(మిగతా 2వ పేజీలో)



# మరో 24 గంటలు అప్రమత్తం

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ.కోటి
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయండి
- కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పొంగులేటి

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు మరో 24 గంటల వరకు మరింత అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గడిచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ వర్షాలు కురిశాయని, దానిని దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు

(మిగతా 2వ పేజీలో)



## కృష్ణా ఎగువన వరద తగ్గుముఖం

- శ్రీశైలంలో 3 గేట్లు, సాగర్‌లో 26 గేట్ల ద్వారా నీటి విడుదల
- అలుగుపోస్తున్న డిండి ప్రాజెక్టు



## కానిస్టేబుల్ నాయక్‌కు శౌర్య పతకం

- మ్యాతరి సిద్ధయ్య, నిడమానూరి హుస్సేన్‌లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పోలీస్ పతకాలు
- మొత్తం 21 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి పతకాలు
- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన కేంద్రం

## నిందితుడికి ఉరిశిక్ష

### బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టు

- సంచలన తీర్పు రూ.లక్ష10వేల జరిమానా
- బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం
- 2013 ఏప్రిల్ ఘటనపై
- 12ఏళ్ల తరువాత న్యాయం



### ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో

## ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం టెర్రరిస్ట్ దాడికి భారతదేశం చూపిన నిర్ణయాత్మక ప్రతిస్పందనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఘనంగా కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయం భారతదేశం రక్షణరంగంలో సాధిస్తున్న స్వావలంబనను ప్రతిబింబించిందని రాష్ట్రపతి అన్నారు. భారతదేశం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశప్రజల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. పహల్గాంలో విహారయాత్రకు వచ్చిన అమాయక టూరిస్ట్‌లను, టెర్రరిస్ట్‌లు దారుణంగా, అమానుషంగా చంపడాన్ని రాష్ట్రపతి ఖండించారు. సరిహద్దుల వెంబడి

(మిగతా 2వ పేజీలో)



### తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను

## బహిర్గతం చేయండి: సుప్రీం

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో

(మిగతా 2వ పేజీలో)

## నేటి నుంచే వార్షిక ఫాస్టాగ్

- ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ రహదారులపై మాత్రమే
- రూ.3 వేలతో రీచార్జ్‌తో ఏడాది ప్రయాణం లేదా 200 ట్రిప్పులు
- నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఈ విధానం అమలు




నల్లగొండ: ఎక్కువసార్లు ప్రయాణించే వాహనదారులకు ఉపయోగపడేలా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) వార్షిక ఫాస్టాగ్ విధానాన్ని నేటి నుంచి (15వ తేదీ) నుంచి అమల్లోకి తీసుకురానుంది. జాతీయ రహదారులపై ప్రయాణించే నాన్ కమర్షియల్ వాహనాలకు ఇది అమలు కానుంది. వాహనదారులు ఫాస్టాగ్‌లో డబ్బులు అయిపోయిన ప్రతిసారి రీచార్జ్

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనాగ్రహం - జనస్వరం

శుక్రవారం,
ఆగస్టు 15, 2025

# కశ్మీర్‌లోని కిష్తవాడ్‌లో గంటపాటు క్లౌడ్‌బరస్ట్

వెల్లడించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో వాహనాలపై ప్రయాణించగలిగే చిట్టచివరి గ్రామం చోసితీ. జిల్లా కేంద్రానికి 90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉన్న ఈ గ్రామంపై గురువారం మధ్యాహ్నం 12 గంటలకు క్లౌడ్‌బరస్ట్ విరుచుకుపడింది. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వరద ముంచెత్తింది. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు తెలిసింది. మచైల్ మాత యాత్ర కోసం అప్పటికే చోసితీ గ్రామానికి చేరుకున్న భక్తులు భయకంపితులయ్యారు. సామూహిక వంటశాల(లంగర్)లో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. వంటశాలలోకి వరద నీరు చేరింది. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. వర్షం, వరద ధాటికి ఇప్పటిదాకా 46 మంది మృతి చెందినట్లు గుర్తించారు.



### మృతదేహాలు ఛిద్రం

చోసితీలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలు ముక్కలయ్యాయి. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చాయి. ఎటుచూసినా రక్తపు మరకలే. మృతదేహాల ఊపిరితిత్తుల్లోకి కూడా బురద చేరింది. పక్కటెముకలు విరిగిపోయాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. బురదను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇక క్షతగాత్రులు షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని అంటున్నారు. అసలేం జరిగిందో చెప్పలేకపోయారు. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కిష్తవాడ్‌తోపాటు రాజౌరీ, ఉదంపూర్, పూంచ్, కథువా తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తావి, చినాబ్, ఉజ్, సురాన్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

### సహాయక చర్యలు వేగవంతం చేయాలి: మోదీ

కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాల్లో 40 మందికిపైగా భక్తులు, ప్రజలు మృతిచెందడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికిప్పుడు సమీక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. సహాయక, పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. చోసితీ గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధితులను ఆదుకోవాలని సూచించారు. క్లౌడ్ బరస్ట్ గురించి తెలిసిన వెంటనే కిష్తవాడ్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ వర్మతోపాటు సీనియర్ అధికారులు చోసితీకి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు రంగంలోకి దిగారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, వరదల నేపథ్యంలో మచైల్ యాత్రను అధికారులు రద్దు చేశారు. ప్రజలు, యాత్రికుల సహాయార్థం కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో తొమ్మిది రోజుల క్రితమే క్లౌడ్ బరస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మరణించగా, గల్లంతైన 68 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు.

### విశిష్టమైన యాత్ర

మచైల్ మాత యాత్ర జూలై 25న ప్రారంభమైంది. సెప్టెంబర్ 5న ముగియనుంది. చోసితీ నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 9,500 అడుగుల ఎత్తులో మచైల్ మాత ఆలయం ఉంది. ఈ గ్రామం నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. యాత్రికులు తొలుత ఇక్కడికి వాహనాల్లో చేరుకుంటారు. తర్వాత కాలినడకన దుర్గా మాత ఆలయానికి వెళ్తారు. ప్రతిఏటా జరిగే ఈ యాత్రలో వేలాది మంది పాల్గొంటారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. ఇది చాలా విశిష్టమైన యాత్రగా పేరుగాంచింది. యాత్ర కోసం చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు.

# కానిస్టేబుల్ నాయక్‌కు శౌర్య పతకం

న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన కానిస్టేబుల్ కాత్రవత్ రాజు నాయక్ శౌర్య పతకానికి ఎంపికయ్యారు. ఏఎస్ఐ మ్యాతరి సిద్ధయ్య, కానిస్టేబుల్ నిడమానూరి హుస్సేన్‌లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు లభించాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పోలీసు, అగ్నిమాపక, హోంగార్డు, సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్‌కు చెందిన మొత్తం 1,090 మంది అధికారులకు శౌర్య, సేవా పోలీస్ పతకాలను ప్రకటించింది. కేంద్ర హోంశాఖ గురువారం ఈ మేరకు జాబితాను విడుదల చేసింది.



### మరో 18 మందికి పతకాలు

దేశవ్యాప్తంగా 226 మందికి శౌర్య పతకాలు (జీఎం), 89 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు (పీఎస్ఎం), 635 మందికి ప్రతిభాపూర్వక సేవా పతకాలు (ఎంఎస్ఎం) ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి చెందిన ఒకరికి శౌర్య పతకం, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు రాగా.. 11 మంది పోలీసులకు, నలుగురు అగ్నిమాపక శాఖ అధికారులకు, ఇద్దరు హోంగార్డులకు, కరెక్షనల్ సర్వీసెస్ కింద ఒకరికి ప్రతిభాపూర్వక సేవా పతకాలు లభించాయి. ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో, నేరాలను నిరోధించడంలో లేదా నేరస్తులను అరెస్టు చేయడానికి విధి నిర్వహణలో ప్రదర్శించిన శౌర్యం, తెగువ ఆధారంగా రాష్ట్రపతి శౌర్య పతకం (పీఎంజీ), శౌర్య పతకాలను కేంద్రం అందజేస్తోంది. విధి నిర్వహణలో అందించిన విశిష్ట సేవకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం, విలువైన సేవకు ప్రతిభాపూర్వక సేవా పతకం (ఎంఎస్ఎం) ఇస్తున్నారు.

### ఉత్తమ ప్రతిభకు 'ఉన్నత' పతకం

సిద్ధయ్య సేవలను గుర్తించిన కేంద్రం

సంగారెడ్డి జోన్: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగింతం గ్రామానికి చెందిన మ్యాతరి సిద్ధయ్య రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. సిద్ధయ్య 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తొలుత కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరారు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సీఐడీ సంగారెడ్డి రీజనల్ ఆఫీస్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించి వివిధ కేసుల సత్వర పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం విశిష్ట సేవా పతకానికి ఎంపిక చేసింది. సిద్ధయ్య గతంలో ఇండియన్ పోలీస్ మెడల్ పతకాన్ని పొందారు. ఇటీవల పదోన్నతి పొంది పటాన్‌చెరులో ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. అవార్డుకు ఎంపిక కావటంతో సిద్ధయ్యతో పాటు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

### రక్తమోడుతున్నా ఉడుం పట్టు పట్టి..

### కరడుగట్టిన దోపిడీ దొంగను పట్టుకున్న రాజు నాయక్

హైదరాబాద్ (గచ్చిబౌలి): భార్యాభర్తలను హత్య చేసి దోపిడీకి పాల్పడి పరారైన కరడుగట్టిన నేరస్తుడిని పట్టుకోవడంలో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన కానిస్టేబుల్ కత్రావత్ రాజు నాయక్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పతకం ప్రకటించింది. 2023 జనవరి 5న నార్సింగి పీఎస్ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో పాత నేరస్తుడు కరణ్‌సింగ్, మరో వ్యక్తితో కలిసి.. భార్యాభర్తలను హత్య చేశాడు. మరో వ్యక్తి వద్ద రూ.15 వేలు లాక్కుని ఇద్దరూ ఉడాయించారు. మాదాపూర్ ఎస్‌వోటీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు మరో కానిస్టేబుల్‌తో కలి సి కరణ్ సింగ్‌ను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యా రు. మరుసటి రోజు జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో ఉన్న ట్లు కనుగొని అక్కడికి వెళ్లారు. బైక్‌పై కూర్చుని ఫోన్ మాట్లాడుతున్న కరణ్‌సింగ్‌ను రాజు నాయక్ పట్టుకున్నారు. కరణ్‌సింగ్ తన వద్ద ఉన్న కత్తితో రాజు ఛాతీ, తలపై దాడికి పాల్పడ్డాడు. శరీరమంతా రక్తసిక్తమైనా కరణ్‌సింగ్‌ను రాజు వదలకుండా పట్టుకున్నారు.

## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి: సుప్రీం

తొలగించడాన్ని సైతం? ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి' అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. కాగా, బీహార్లో ఎన్నికల సంఘం హడావుడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. మరోవైపు ఈ జాబితా సవరణలోని లోపాలు ప్రతీ రోజూ బయటపెడుతూనే ఉన్నాయి. వీటిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయ. మరొకవైపు ఈసీ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ, అనర్హులైన ఓటర్లను తొలగిస్తూ, ఓటర్ల జాబితాను శుద్ధి చేసేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు వివరణ ఇస్తూ వస్తోంది.. అయితే ప్రతిపక్షాలు ఈ ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇంతలో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర, కర్నాటకలలో ఓటర్ల జాబితాలో ఓట్ల చోరీని ఆధారాలతో సహా బయటపెట్టడంతో పాటు బీహార్ లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపైనా పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## నేటి నుంచే వార్షిక ఫాస్టాగ్

చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఒకేసారి రూ.3 వేలు చెల్లించి వార్షిక ఫాస్టాగ్ రీచార్జ్ చేసుకుంటే 200 ట్రిప్పులు లేదంటే ఏడాది గడువుతో (ఏది ముందు అయితే అది) ఈ పాస్ వర్తిస్తుంది. వాహనదారులు కొత్తగా ఫాస్టాగ్ కొనాల్సిన అవసరం లేకుండా ప్రస్తుతం వాహనంపై అతికించిన ఫాస్టాగ్‌కే ఆ మొత్తాన్ని రీచార్జ్ చేసుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని 24 జాతీయ రహదారులపై ఉన్న దాదాపు 50 టోల్ ప్లాజాల వద్ద ఈ వార్షిక ఫాస్టాగ్ అమలు కానుంది. వాణిజ్య వాహనాలకు, ట్యాక్సీలకు ఇది వర్తించదు. వార్షిక ఫాస్టాగ్ అమల్లోకి వచ్చినా దానికోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేదని టోల్‌ప్లాజా నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ లైన్లలోనే వార్షిక ఫాస్టాగ్ పాస్ కలిగిన వాహనాలు కూడా వెళ్లిపోవచ్చని తెలిపారు. వార్షిక ఫాస్టాగ్ పాసును వాహనదారులు తమ వాహన నంబర్, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లో రీచార్జ్ చేసుకోవచ్చు. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. డబ్బు వాపస్ చేయడం ఉండదు. పాస్ గడువు తీరిన తర్వాత మళ్లీ రీచార్జ్ చేసుకోవాలి. వార్షిక ఫాస్టాగ్ ఎన్‌హెచ్ఏఐ శాఖ నిర్వహించే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు, ఔటర్ రింగ్ రోడ్లు, మున్సిపాలిటీలు నిర్వహించే రోడ్లలో పనిచేయదు. ఈ వార్షిక ఫాస్టాగ్ తప్పనిసరి కాదని, వాహనదారుల ఇష్టమని అధికారులు తెలిపారు.

# ఓట్ల చోరీపై ఇక ప్రత్యక్ష యుద్ధం: రాహుల్

న్యూఢిల్లీ: దేశంలో ఓట్ల చోరీపై తమ ఆందోళన అనేది కేవలం రాజకీయ అంశం కాదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తే ల్చిచెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, 'ఒక్కరికి ఒక ఓటు'అనే విధానాన్ని కాపాడుకొనేందుకు జరుగుతున్న నిర్ణయాత్మక పోరాటం అని స్పష్టంచేశారు. 'ఓటర్ అధికార్ యాత్ర'ద్వారా ఓట్ల చోరీపై బిహార్ గడ్డపైనుంచే ప్రత్యక్ష యుద్ధం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు రాహుల్ గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం తమ పార్టీ పోరాడుతోందని ఉద్ఘాటించారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఓటర్ అధికార్ యాత్ర ప్రారంభమవుతుందని, యువత, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇదొ క ప్రజా ఉద్యమం అని పేర్కొన్నారు. ఓట్ల దొంగల ను ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల చోరు లు ఓడిపోతేనే ప్రజలకు, రాజ్యాంగానికి విజయం లభిస్తుందన్నారు. ఓటర్ అధికార్ యాత్రకు సంబంధించిన ఓ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియాను షేర్ చేశారు.



## మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లున్నాయి' అని పేర్కొన్నారు. 'సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగుతున్నాయని ఎన్‌డీఎస్ఏ చేసిన హెచ్చరికను పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానం సింగపూర్‌లోని తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం'.. ఈ నెల 31న జరిగే తమ సంస్థ స్వర్ణోత్సవ వేడుకలకు రావాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి లేఖ రాశారు.

## మరో 24 గంటలు అప్రమత్తం

తీసుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వర్షాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడిచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలర్ట్ జోన్‌లో ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని తెలిపారు. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సెలవులను రద్దుచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, లో లెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చిన్నపాటి వర్షాలకే ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు వేరేచోట్ల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు.

## నిందితుడికి ఉరిశిక్ష

### బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టుసంచలన తీర్పు

### రూ.లక్ష10వేల జరిమానా బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం

### 2013 ఏప్రిల్ ఘటనపై 12ఏళ్ల తరువాత న్యాయం

నల్గొండ : బాలికపై అ త్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష వి ధిస్తూ తీర్పు నల్గొండ కోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013 ఏప్రిల్ 28న 11 ఏళ్ల బాలికపై మన్యం చె ల్కలోని హైదర్ ఖాన్‌గూడలో మహమ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. అనంతరం చున్నీతో బాలిక కు ఉరి వేసి చంపి మురుగు కాలవలో పడేశాడు. ఈ కేసులో నిందితుడిపై మృతురాలి తండ్రి ఫిర్యా దు మేరకు నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పో క్సోచట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమో దు చేశారు. పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టు లో ఛార్జిషీట్ దాఖలు చేయగా, గురువారం అడిషనల్ జడ్జి కమ్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు అత్యాచారం పోక్సో కేసులో నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేసులో మరణశిక్ష (డబుల్ డెత్ పెనాల్టీ ) రూ.1,10,000 జరిమానా వి ధించింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ఇలాంటి పో క్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు.

## కృష్ణా ఎగువన వరద తగ్గుముఖం

### శ్రీశైలంలో 3 గేట్లు, సాగర్‌లో 26 గేట్ల ద్వారా నీటి విడుదల

### అలుగుపోస్తున్న డిండి ప్రాజెక్టు

నాగార్జునసాగర్/దోమలపెంట/డిండి: ఎగువ నుంచి కృష్ణానది నుంచి వస్తున్న వరద తగ్గుముఖం పట్టింది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎత్తి ఉంచిన 7 గేట్లలో 4 గేట్లను గురువారం మూసివేశారు. 3 గేట్ల ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో 881.9 అడుగుల వద్ద 198.3623 టీఎంసీల నీటి నిల్వ ఉంది.సాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు కొనసాగుతున్నాయి. 26 క్రస్ట్‌గేట్లు 5 అడుగులు ఎత్తి దిగువకు స్పిల్‌వే మీదుగా 2,03,762 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 587.50 అడుగులు ఉంది. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రం సమీపంలోని డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి గురువారం అలుగుపోస్తోంది. ఎగువన నాగర్‌కర్నూల్ జిల్లాలో కురిసిన వర్షాలకు దుందు వాగు పరవళ్లు తొక్కడంతో డిండి ప్రాజెకుకు వరద వచ్చింది. డిండి ప్రాజెక్టు అలుగు పోస్తుండగా, ఆ సుందర దృశ్యాన్ని దిగువన హైదరాబాద్%-%శ్రీశైలం హైవేపై వెళుతున్న వాహనదారులు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం

టెర్రరిస్టుల మౌలిక స్థావరాలను ఎంపిక చేసి, ఖచ్చితంగా నేలమట్టం చేసిన భారత సైనిక దళాల వ్యూహాత్మక, సాంకేతిక సామర్థ్యాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రశంచించారు. టెర్రరిజంపై ప్రపంచ పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయివంటిదని రాష్ట్రపతి అన్నారు. టెర్రరిజంపై మానవాళి పోరులో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని తాను నమ్ముతున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివరించారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించడంలో కీలక పాత్రవహించిన బహుళ పార్టీ ఎంపీలు, ప్రతినిధులను గొప్పగా కొనియాడారు.



ఇది సమిష్టి సంకల్పానికి అద్దం పట్టిందన్నారు. భారత వైఖరిని ప్రపంచం గమనించిదని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం.. అవినీతికి తావులేని సుపరిపాలన ప్రాముఖ్యతను గురించి కూడా మాట్లాడారు. మహాత్మాగాంధీని గుర్తు చేసుకుంటూ, అవినీతి, కపటత్వానికి ప్రజాస్వామ్యంలో తావు ఉండరాదన్న మహాత్ముడి బోధనలను ఉదహరిస్తూ, గాంధీ ఆదర్శాలను గ్రహించి దేశం నుంచి అవినీతిని నిర్మించేందుకు శపథంచేయాలని దేశ పౌరులను రాష్ట్రపతి కోరారు. గత జాతీయ చేనేత దినోత్సవం వేడుకలను రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, 1920వ దశకంలో స్వదేశీ ఉద్యమానని గుర్తు చేసిందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# మున్నూరుకాపు ఆత్మగౌరవ ధర్నా సేన పోస్టర్ ఆవిష్కరణ

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన పోస్టర్లను ఆవిష్కరించారు.గల్లీ నుంచి ఢిల్లీ వరకు మున్నూరుకాపులలో మరింత చైతన్యాన్ని పాదుగొల్పేందుకు గాను సేన ఆధ్వర్యాన ఈనెల 18వతేదీ నుంచి వచ్చే నెల 6వతేదీ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు.సేన ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కాటన్ మిల్లు సమీపాన ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఈనెల 18వతేదీ ఉదయం 9:30 గంటలకు పాదయాత్ర మొదలై సెప్టెంబర్ 6న హన్మకొండలో ముగుస్తుందని సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తెలిపారు.సుమారు 20 రోజుల పాటు జరిగే ఈ పాదయాత్ర మహబూబ్ నగర్, నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాలలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా జరుగనున్న జనగణన,కులగణన సందర్భంగా మున్నూరుకాపులందరూ తప్పనిసరిగా కులాన్ని నమోదు చేయించుకోవలసిందిగా, న్యాయమైన హక్కుల సాధనకు ఉద్యమించాల్సిందిగా ఆయన కోరారు.పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో సేన కో-కన్వీనర్స్ బత్తుల రాములు,రామిని ప్రదీప్,అమరం శ్యామ్, బత్తుల శ్రీనివాస్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





## పటాన్చెరులో ఘనంగా స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

**పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో**
**పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం, అన్నదానం**

**విష్ణు మరణం తీరని లోటు..**

పటాన్చెరు : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు స్వర్గీయ శ్రీ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను పటాన్చెరులో జిఎంఆర్ యువసేన, జివిఆర్ యువసేన సభ్యులు మరియు ఫ్రెండ్స్ ఘనంగా నిర్వహించారు. పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జివిఆర్ ఫ్రెండ్స్ రక్తదానం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా పటాన్చెరు నియోజకవర్గ రాజకీయాల్లో, సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప స్ఫూర్తి ప్రదాత విష్ణు అని కొనియాడారు.

పటాన్చెరు పట్టణంతోపాటు పెద్ద కంజర్ల శిరీష ఫౌండేషన్, శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి, గూడెం కుటుంబ సభ్యులు, పరమేష్ యాదవ్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**41 మంది లబ్ధిదారులకు 16 లక్షల 50 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



పటాన్చెరు : నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## పటాన్చెరు పట్టణంలో, జిల్లా యువ మోర్చా శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : 79వ స్వతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానానికి అనుగుణంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్గర్ తిరంగా కార్యక్రమం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు, సంగారెడ్డి జిల్లా రథసారథి శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మార్గదర్శకంలో, పటాన్చెరు అసెంబ్లీ - పటాన్చెరు పట్టణంలో, జిల్లా యువ మోర్చా శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, అలాగే భారీ సంఖ్యలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని శుభ్రపరచి, పూలమాలలు సమర్పించారు.





## నాచారంలో బీజేపీ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ

నాచారం ఆగస్ట్14(వాయిస్ టుడే):79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ ఆదేశాలమేరకు నాచారం వైజయంతి థియేటర్ వద్ద బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు.ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, మోరా నరసింహారెడ్డి, క్రాంతి కుమార్, వేణుగోపాల్, సురేందర్ స్వామి, మంజుల వాణి, లక్ష్మారెడ్డి, యాదగిరి, దర్శనలా వెంకటేశ్వర్లు, కరీంమ్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సగ్గు యాదగిరి పాల్గొన్నారు.

## కాకతీయ నగర్ కాలనీలో బీజేపీ నాయకులు బొమ్మ గౌని నవనీత రఘుపతి గౌడ్ నూతన గృహప్రవేశం



తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బొమ్మ గౌని నవనీత రఘుపతి గౌడ్ గృహ ప్రవేశమునకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ చైర్మన్ సరికొండ కర్ణాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు వేముల కేశవనాదం గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కైలాస్పతి గౌడ్ వివిధ పార్టీ నాయకులు వివిధ కాలనీ సంఘాలు పెద్ద సంఖ్యలో బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేసిన సిపిఎం పటాన్చెరు ఏరియా కమిటీ సభ్యులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నుండి ఇంద్రేశం వెళ్లే దౌల్తాబాద్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించాలని రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పటాన్చెరు తాసిల్దార్ కి మెమోరండం నేడు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రేశం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంద్రేశం ప్రాంతంలో అనేక గుంతలు ఏర్పడి ప్రయాణం చేయలేని పరిస్థితుల్లో ప్రయాణికులు ఉన్నారని అన్నారు. ఈ ప్రాంతం మీదుగా భారీ నుండి అతి భారీ వాహనాలు ప్రయాణం సాగిస్తున్నాయని అన్నారు. స్టోన్ క్రషర్లు, అరబిందో తత్వ వెంచర్లకు పెద్ద ఎత్తున మెటీరియల్ సప్లై చేస్తున్నాయని అన్నారు. దీనివలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని అన్నారు. కాలనీలో అపార్ట్మెంట్ లతో అభివృద్ధి చెందుతున్న జిల్లా అధికార యంత్రాంగము ఎందుకు మౌలిక సదుపాయాలను కల్పించడం లేదని ప్రశ్నించారు. అందుకోసం పటాన్చెరు నుంచి ఇంద్రేశం మీదుగా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్రేశం ప్రాంతం రోజురోజుకు అనేక కాలనీలు సిటిజన్ సాయి కాలనీ జర్నలిస్ట్ కాలనీ మహదేవపురం రాయల్ కాలనీలో పిఎన్ఆర్ ఇంద్రేశం అయినవోలు పెద్ద చిన్న కంజర్ల అనేక ప్రాంతాలకు ఈ రోడ్డు నుండి ప్రయాణం చేస్తున్న పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు ప్రయాణం చేయడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ద్విచక్ర షట్ చక్ర వాహనాలు తిరుగుతున్న ఇందులో ప్రయాణించే ప్రయాణికులు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు అందుకోసం పటాన్చెరు నుంచి ఇంద్రేశం మీదుగా వెళ్లే దౌల్తాబాద్ ఆర్ఎంబి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వెంటనే రోడ్డును విస్తరింప చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అందుకోసం నేడు తలపెట్టిన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు తెలిపారు. 16వ తేదీన శనివారం జరిగే నిరవధిక నిరాదీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు మేధావి వర్గం పాల్గొనాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్యాంబాబు మూర్తి ఇతరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ప్రముఖ చిత్రకారుడు కందునూరి పెయింటింగ్ బహుకరణ

ప్రముఖ చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు పెయింటింగ్ బహుకరించారు.ఆయిల్ కలర్స్ ఉపయోగించి తన స్వహస్తాలతో కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి పెయింటింగ్ వేసి గొప్ప దైవభక్తులు ఎంపీ రవిచంద్రకు గురువారం సాయంత్రం అందజేశారు.ఆకర్షణీయంగా ఉన్న ఈ పెయింటింగ్ లో శ్రీమహా విష్ణువు, శ్రీవెంకటేశ్వర స్వామి మూర్తి,గరుడ వాహనం, భూమండలం, కమలం, అనంతవిశ్వం ఇలా సకల లోకాలకు మూలం అయిన స్వామి వారిని చిత్రీకరించారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులుపేట మండలం కొమ్ములవంచ వాస్తవ్యులు భారతమ్మ-స్వర్గీయ రాములు కుమారుడు వెంకటేశ్వర్లు చిన్నతనం నుంచి చిత్రలేఖనం, పెయింటింగ్ పై మక్కువ పెంచుకుని హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి బీఎఫ్ఏ పట్టా పొందారు.ఇంతకుముందు వెంకటేశ్వర్లు ఎంపీ రవిచంద్ర ముఖచిత్రాన్ని పెన్సిల్ ఉపయోగించి అపురూపంగా చిత్రీకరించి బహుకరించడం జరిగింది.అద్భుతంగా చిత్రీకరించిన శ్రీవెంకటేశ్వర స్వామి పెయింటింగ్ ను స్వీకరించిన ఎంపీ వద్దిరాజు చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లను అభినందించి శాలువాతో సత్కరించి తన ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు సర్థార్ పుటం పురుషోత్తమ రావు,మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులు ఆయన్ను అభినందించారు.వెంకటేశ్వర్లు పెయింటింగ్,చిత్రలేఖనం ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించి వారందరిని విశేషంగా ఆకట్టుకుంది.



## హర్ గర్ తిరంగా - దేశభక్తి ర్యాలీ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన హర్ గర్ తిరంగా ర్యాలీలో పాల్గొని, ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహ రెడ్డి . ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకంటి దుర్గయ్య, నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు, గంగాధర్, చక్రి,మాహేష్,ప్రసాద్ శర్మ,రమేష్ సతీష్,అరవింద్,యశ్వంత్, పాపయ్య,సాయి, వీరేశం, అంజయ్య, వెంకీ, రవీందర్,శ్యామ్, శ్రీకాంత్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## హర్ గర్ తిరంగా - దేశభక్తి ర్యాలీ

భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు ఇచ్చిన పిలుపు మేరకు హర్ గర్ తిరంగా అబ్యాన్ కార్యక్రమం లో భాగంగా, కుత్బుల్లాపూర్ ఆగస్టు 14(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన హర్ గర్ తిరంగా ర్యాలీలో పాల్గొని, ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకంటి దుర్గయ్య, నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు, గంగాధర్, చక్రి, మాహేష్, ప్రసాద్ శర్మ,రమేష్ సతీష్,అరవింద్,యశ్వంత్, పాపయ్య,సాయి, వీరేశం, అంజయ్య, వెంకీ, రవీందర్,శ్యామ్, శ్రీకాంత్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## మేరకు ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరాలి

**- బిజెపి ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ మార్నేని పణిందర్**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆదేశాలు మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జి మల్లారెడ్డి సూచన మేరకు ఉప్పల్ డివిజన్ లో మన త్రివర్ణ పతాకం జెండా పంపిణి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందచేస్తూ రేపు తప్పకుండా ప్రతి ఇంటిపైన జాతీయజెండా ఎగురవేయాలని బిజెపి ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ మార్నేని పనిందర్ పేర్కొన్నారు. చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శామీర్పేట్ ధర్మారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, సీనియర్ నాయకులు జాజుల నగేష్ గౌడ్, అంజి రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చోలేటి బ్రహ్మాచారి, గోవర్ధన్, ఐలేష్, శ్రీశైలం తదితర కాలనీ వాసులు , యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల హరీష్ పుట్టినరోజు సందర్బంగా

### కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 14( వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల హరీష్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి మర్యాదపూర్వకంగా కలిసి వారి సమక్షంలో కేక్ కట్టింగ్ చేసారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నఎంసీ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సూరగాని వీరబాబు గౌడ్, మద్ది నారాయణరెడ్డి, మురళి, రవీందర్ రెడ్డి, బండ్ల విజయ్, సందీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి, దిరిశాల నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవాన్ని గొప్పగా జరుపుకోవాలి భానుక మల్లికార్జున్

కంటోన్మెంట్, ఆగస్టు 14 (వాయిస్ టుడే ప్రతినిధి): హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ లోని ఆరవ వార్డులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక మల్లికార్జున్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాలు చేత పట్టుకొని ప్రతి ఇంటికి ఒక్కొక్క జెండాను అందజేసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని జాతీయ పతాక గౌరవాన్ని కాపాడే విధంగా స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ గొప్పగా జరుపుకోవాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆద్యక్షుడు ప్రతిక్ జైన్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అజయ్ గౌడ్. అభిలాష్, స్వరూప, బారతి,నరేంధర్, బాస్కర్ తదితరులు. పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన న్యూ క్లబ్ నూతన కమిటీ సభ్యులు

కంటోన్మెంట్, ఆగస్టు 14 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని న్యూ క్లబ్ కు ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కమిటీ సభ్యులు గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, ప్రశాంత్,పాలకవర్గ సభ్యులు తరుణ్ , ప్రియాంక, రాజశేఖర్,విజయ్ మోహన్,సాయి కిరణ్,సుజయ్ కుమార్, భాస్కర్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు క్లబ్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు .



## క్రౌన్ బంకేట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: ఆగస్టు 14 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి లో క్రౌన్ బంకెట్ హాల్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రారంభోత్సవ సందర్భంగా అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన హాల్ బుకింగ్ రుసుములో 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు రవి కుమార్. విజయ్. సాయినాథ్. కిషోర్. కిరణ్. అమర్ తెలిపారు. మూడు వందల నుండి ఐదు వందల కేపాసిటీ గల ఎసి హాల్. వాలెట్ పార్కింగ్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో తక్కువ బడ్జెట్ లో బంకెట్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు .

## చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన డాక్టర్ కోట నీలిమ



సికింద్రాబాద్: ఆగస్టు 14 (వాయిస్ టుడే ప్రతినిధి): టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆధ్వర్యంలో గురువారం రాంగోపాల్ పేట్ డివిజన్ లో చిరువ్యాపారమే జీవనాధారంగా కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణగా ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో చిరు వ్యాపారులు తమతమ వ్యాపారాలను నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదురుకొంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇందులో భాగంగా వారివారి వ్యాపారాలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా గొడుగులు పంపిణీ చేశామన్నారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు పక్కన, కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా గొడుగులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రోజంతా ఎండనక, వాననక చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న మహిళలు, వృద్ధులకు నీడనివ్వాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు డాక్టర్ కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సనత్ నగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడ త్రికల మనోజ్ కుమార్ ముదిరాజ్ , హేమన్సింగ్ ఠాకూర్ డిసిసి సెక్రెటరీ , పంచముఖి హనుమాన్ టెంపుల్ చైర్మన్ పచ్చు రాజ్ కుమార్ , ఈశ్వర్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి టెంపుల్ చైర్మన్ , మాకు ఎల్లేష్ శ్రీ వేణుగోపాల్ స్వామి టెంపుల్ చైర్మన్ , మాణిక్రం ప్రభు గణేష్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ , సురేష్ , విను , యాసీన్ , రఘు యాదవ్ , భాస్కర్ , పాండు గౌడ్ , జగదీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలతో పాటు, ప్రైవేట్ స్కూళ్ల ఉదయం 9 గంటలకు ఓపెన్ చేయాలి

హైద్రాబాద్ ఆగస్టు 14(వాయిస్ టుడే): పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలను ఉదయం తొమ్మిది గంటలకు ఓపెన్ చేయాలని ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడ్డం శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలతో పాటు, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు పాఠశాలలను ఉదయం 9 గంటలకు కాకుండా, ఎనిమిది గంటలకే తెరవడం వల్ల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని మండిపడ్డారు. దాంతో విద్యార్థులు అనేక శారీరక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఒక్కొక్క గురుకుల విద్యాలయంలో సుమారుగా 300 మంది విద్యార్థులు ఒక్కసారిగా వారి కాలకృత్యాలు తీర్చుకొవడానికి సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం తో అనేక రకాల ఇబ్బందులు పడుతూ చాలామంది స్నానం కూడా చేయకుండా పాఠశాలలకు వస్తున్న సందర్భాలు ఉన్నాయన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపైన సమీక్ష చేసి ఉదయం తొమ్మిది గంటలకు స్కూలు ప్రారంభించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ర



## పేద విద్యార్థిని వాసవి క్లబ్ ఆర్ధిక సహాయం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 14 : వరంగల్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సౌజన్యంతో 9వ తరగతి చదువుతున్న పేదింటి ఆర్య వైశ్య విద్యార్థిని కొదుమూరి లక్ష్మి యశస్విని కీ సరస్వతీ పథకం ద్వారా ఐదు వేల రూపాయలను వరంగల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు తోను పునూరి వీరన్న ఆధ్వర్యంలో బీద ఆర్యవైశ్య విద్యార్థినికి చదువు నిమిత్తం చెక్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాసవి యన్ మల్యాల వీర మల్లయ్య ,మరొక అతిధిగా వాసవి యన్ శ్రీరామ్ శైలజ అలాగే డిస్టిక్ ఇంచార్జ్ , వాసవి క్ల బ్ కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు గోల్డ్ ,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను గెలిపించడమే ఝాన్సీ యశస్వినిరెడ్డి లక్ష్యం



తొర్రూరు, ఆగస్ట్ 14 వాయిస్ టుడే : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా చేయడమే ఝాన్సీ యశస్విని రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు నాయకులను ఝాన్సీ యశస్విని రెడ్డిలు గుర్తిస్తారని అన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లో తీసుకుపోయి ప్రచారం చేయాలని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఎలా గెలిపించారో రాబోయే ఎన్నికల్లో వారు కష్టపడి కార్యకర్తలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసమే నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలందించి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఝాన్సీ యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ జెండాకు అండగా ఉన్నారని, పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. పాలకుర్తిలో 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన వ్యక్తులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ కోసం ఎంతమంది బలైన కాంగ్రెస్ పార్టీ గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిందన్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చి లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడని అన్నారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టి సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, నాయకులు అలువాల సోమయ్య, బిజ్జాల అనిల్, గోపి నాయక్, సురేందర్ నాయక్, పరశురాములు, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయండి



చంద్రుగొండ: ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఈనెల 21న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో చంద్రుగొండ మండలం బెండాలపాడును ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఎస్పీ రోహిత్‌రాజు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు గురువారం సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. స్లాబ్ వరకు పూర్తయిన 48 ఇళ్లకు మిగతా పనులు చేపట్టి రంగులు వేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. దామరచర్ల సమీపంలో బహిరంగసభ స్థలాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు భోజ్యానాయక్, శేఖర్, రమణలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే ) 14ఆగస్టు : స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ లో నిర్వహించనున్న అధికారిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిసిపి లు అంకిత్ కుమార్, షేక్ సలిమా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పందిరిలు, మైదాన సదుపాయాలు, వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రతి అంశాన్ని శ్రద్ధగా సమీక్షించి, సమర్థవంతమైన నిర్వహణకు పలు సూచనలు చేశారు.

స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికి గర్వకారణమైన రోజని, ఈ వేడుకలు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులకు తాగునీరు, వైద్య సహాయం, వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేక కూర్చోవడం, శబ్ద వ్యవస్థ, జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. వేదిక సమీపంలోని ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించిన కలెక్టర్ స్థానిక పోలీసు మరియు ట్రాఫిక్ అధికారులతో చర్చించి తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ పరిశీలనలో , ఏసీపీ శుభం ప్రకాష్ , డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , మున్సిపల్ పోలీసు ఉన్నతా ధికారులు, విద్యుత్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి

## దేశ ప్రజల హక్కును కాపాడటం కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ




హనుమకొండ, వాయిస్ టుడే: ఓటు హక్కు హరించిన బీజేపీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు గురువారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ వరకు కాంగ్రెస్ శ్రేణులు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ దేశ ప్రజల హక్కును కాపాడటం కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ఈసీ బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసిందని, బీజేపీ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని డూప్లికేట్ ఓట్లను సృష్టించిందని.. అది రాహుల్ గాంధీ నిరూపించారని వారు తెలిపారు. ప్రశ్నించే గళాలను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని, ప్రజలు ఇప్పటికైనా వివేకులై ప్రశ్నించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటును చోరీ చేసి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారంటూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు తోట వెంకన్న, విజయ శ్రీ రజాలీ, పోతుల శ్రీమాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి శ్రీనివాస్, యృత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దిలీప్ కుమార్, నాయకులు బట్టి శ్రీనివాస్, నాయిని లక్ష్మారెడ్డి, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, దొమ్మాటి సాంబయ్య, బంక సరళ సంపత్ యాదవ్, తోట పవన్, గుంటి స్వప్న, ప్రణీత్, క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాతో స్నేహం ఎప్పటికైనా ప్రమాదమే

### సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం

అశ్వారావుపేట: ట్రంప్ నిర్ణయాలను ప్రధాని మోదీ గట్టిగా వ్యతిరేకించలేకపోతున్నారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం విమర్శించారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అమెరికాతో స్నేహం ఎప్పటికైనా ప్రమాదకరమేనని మోదీని హెచ్చరిస్తున్నా పెడచెవిన పెట్టారని అన్నారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకోవద్దని అమెరికా మనకు చెప్పడం చూస్తుంటే మన దేశ సార్వభౌమాధికారాన్ని నియంత్రించే హక్కు అమెరికా చేతుల్లోకి తీసుకున్నట్లు ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ సర్కారు సైతం ట్రంప్ నిర్ణయాలపై గట్టిగా ప్రతిఘటించాలని, అవసరమైతే కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండు చేశారు. బిహార్‌లో ఒకేసారి 65 లక్షల మంది ఓటర్లపేర్లు తొలగించడంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినా ఈసీ.. భాజపా అనుకూల విధానాలనే అవలంబిస్తోందని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు లేదని, కలిసి వచ్చే పార్టీలతో ఆలోచిస్తామని వెల్లడించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, సీపీఎం నాయకులు కె.పుల్లయ్య, బి.చిరంజీవి నాయుడు, సోడెం ప్రసాదు, ముల్లగిరి గంగరాజు పాల్గొన్నారు.

## ప్రశాంత నగరంగా అభివృద్ధి: మంత్రి తుమ్మల



ఖమ్మం కమాన్‌బజార్: ప్రశాంతమైన నగరంగా ఖమ్మాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో రూ.2.25 కోట్లతో స్టార్మ్ వాటర్ డ్రైన్, సీసీ రహదారుల పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఎన్నికల సమయంలో గాంధీచౌక్ వాసులు కలిసికట్టుగా ప్రశాంతంగా జీవించాలని కోరుకున్నారని.. ఆ దిశగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా కాంగ్రెస్ నేత సోనియాగాంధీ ఆశయాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల చొరవతో ఖమ్మం ఖిల్లా రోప్‌వే, ఖానాపురం చెరువు నుంచి అల్లీపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్కుకు రూ.155 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. మర్చంట్స్ అసోసియేషన్ బాధ్యులు మంత్రిని సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, తహసీల్దార్ సైదులు, వద్దెబోయిన నర్సింహారావు, సాధు రమేశ్‌రెడ్డి, కార్పొరేటర్ రామ్మోహన్‌రావు, కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్‌తిలక్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి

### ప్రజలకు ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలి

### నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు పంపాలి

### లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

### రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి, సీ.ఎస్ రామకృష్ణా



హనుమకొండ, వాయిస్ టుడే: వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు పటిక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామకృష్ణా రావు తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని మంత్రి పొంగులేటి అన్నారు.

సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉదృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్ట , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, కె నారాయణ, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థఆసుపత్రి మెడికల్ షాప్‌పై చర్యలు తీసుకోవాలి



తొర్రూరు, ఆగస్ట్ 14 వాయిస్ టుడే : అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డి ఎస్ వెంకన్న నాయక్ కోరారు. ఈ మేరకు పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మీని మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించానని తెలిపారు. వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాశాడని, ఆ మేరకు ఆసుపత్రిలోనే సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొన్నామన్నారు. సదరు మందులపై ఇలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఇలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు తమకు అంటగట్టారని తెలిపారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదన్నారు. అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, మెడికల్ దుకాణాల యాజమాన్యాలు కలిసి సిండికేట్‌గా మారి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఎం ఆర్ పి ధరలకంటే మించి ఔషధాలు విక్రయిస్తే వారి నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ దారులకు నాణ్యమైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.



## దివ్యాంగులకు రెండు పడకల గదులను కేటాయించేల కృషి

### వేగవంతంగా పనులు పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేయాలి

### పైడిపల్లి శివారులో రెండు పడకల గదులను పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ, వాయిస్ టుడే: అర్హులైన ప్రతి దివ్యాంగ లబ్ధిదారులకు రెండు పడకల గదులను కేటాయించేల కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి శివారు లో 6 బ్లాక్లు గా 70 రెండు పడక గదుల భవన సముదాయాన్ని గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు పడక గదులలో ఆర్ అండ్ బి శాఖచే చేపడుతున్న మరమ్మతులు, ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. వేగవంతంగా పూర్తి చేసి దివ్యంగ లబ్ధిదారులకు అందించుటకు సిద్ధం చేయాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్డును ఎమ్మెల్యే నాగరాజు పరిశీలించి ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటి గ్రీనరిని పెంచుటకు మున్సిపల్ ఉద్యానవనాల అధికారికి పలు సూచనలు చేశారు. ఈ ప్రాంత ప్రక్కకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, స్థానిక కార్పొరేటర్ జన్ను శీభరాణి అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు రాకుండా ఎరువులు సరఫరా చేయాలి

### ఎరువుల గోదాంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం

### రైతులకు ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలని ఆదేశం

హనుమకొండ, వాయిస్ టుడే: ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సరఫరా చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వాహకులకు సూచించారు. గురువారం ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోదాంను ఎమ్మెల్యే కడియం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులకు ఎరువుల కొరత రానివొద్దని, లిక్విడ్ రూపంలో లభించే నానో డీఏపీ, నానో యూరియా అవసరమైనంత రైతులకు ఎప్పుడూ అందుబాటో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అలాగే ముప్పారం, నారాయణగిరి గ్రామంలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ పీఏసీఎస్ చైర్మన్ కు సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలకు ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత ఉండకూడదని, రైతులకు సరిపడా ఎరువులను గోదాం నిర్వాహకులు అడిగిన వెంటనే పంపించాలని ఆదేశించారు. ఎరువుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికీ తీసుకురావాలని రైతులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు అందుబాటులో ఎరువులు ఉండే విధంగా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు.